# బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

బాసర, నవంబర్ 1 : కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ఓటర్లను కోరారు. ప్రచా రంలో భాగంగా బుధవారం బిద్రెల్లి గ్రామంలో గడప గడపకు తిరుగుతూ పార్టీ కార్యక్రమాలను, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, మేనిఫేస్టోను ఓటర్లకు వివరించారు. విఠల్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ముథోల్ నియోజక వర్గం అభివృద్ధి చెందిందని మరోసారి ఎమ్మెల్యేగా విఠల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రచారం లో భాగంగా గ్రామానికి చెందిన ధనుంజయ్ నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరగా కండువా కప్పి ఆహ్వానించారు.


బాసర : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

**కుంటాలలో..**

కుంటాల, నవంబర్ 1 : మరోసారి విఠల్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని, కేసీఆర్‌ని ముఖ్య మంత్రి చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. మంగళవారం మండలంలోని లింబా (బీ), లింబా(బీ) తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టో అందిస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. మండల కన్వీనర్ పడకంటి దత్తు, జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, గ్రామ సర్పంచ్ మలేశ్, ఆనంద్ రావు, పాక్స్ చైర్మన్ గజ్జారాం, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ముజిగే ప్రవీణ్, పార్టీ సోషల్ మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్, రైతు బంధు సమితి అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఆత్మ మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు దత్తు, బీఆర్‌ఎస్‌వీ అధ్యక్షుడు అనిల్, రమేశ్, రమణాగౌడ్, జుట్టు మహేందర్, తాటి మహేశ్, సబ్బిడి గజేందర్, రాకేశ్, గోనె గజ్జారాం, పురుషోత్తం, మల్లేశ్ గౌడ్, హైమద్ పాషా, కార్యకర్తలు ఉన్నారు.


కుంటాల : లింబా (బీ)లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


మాట్లాడుతున్న సూర్యం రెడ్డి

# ఆరోపణలు సరికాదు

భైంసా, నవంబర్, 1: పనులు చేయకున్నా.. పనులు చేశారని మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్ బాబు ఆరోపిస్తున్నారని బీఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సంజీవ్ రెడ్డి ఫ్యాక్టరీలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ గిరిజన తండాలకు కేటాయించిన నిధులు పక్కదారి పట్టాయని ఆరోపిస్తున్నారని, టెండర్ మాత్రమే అయిందని పనులే జరగలేదని పనులు జరిగాయని ఆరోపించడం సరికాదన్నారు. ఆరోప ణలు సరి కాదని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు భీంనాయక్, బాపురావు, సాయినాథ్, మురళి, వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మరీబా, సూర్యం రెడ్డి, తదితరులు ఉన్నారు.

# భైంసా ఆశీర్వాద సభకు తరలిరండి

కుంటాల, నవంబర్ 1 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం భైంసాలో ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డికి మద్దతు గా ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభకు మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలి రావాలని పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తు, జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న ఒక ప్రకటనలో కోరారు.

# ఎస్టీయూ మండల నూతన కార్యవర్గం


నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న ప్రతినిధులు

బాసర, నవంబర్ 1 : బాసర మండల స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్టీయూ) నూతన కార్య వర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కౌఠ ప్రభుత్వ ఉపాధ్యాయు లు ఆర్ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా బాసర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కే నరేందర్, ఆర్థిక కార్యదర్శిగా ఎం సంతోష్, ఎస్ మమత, కార్యదర్శులుగా జీ శ్రీరాములు, ప్రవీణ్‌కుమార్, జిల్లా కౌన్సిలర్‌గా ఎన్ రఘును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యవర్గాన్ని పలువురు ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు జుట్టు గజేందర్, నాంపల్లి నాగభూషణ్, నాయకులు లక్ష్మణ్, టక్కర్ రమేశ్, బీ గంగా రావు, రాజశేఖరచారి శుభాకాంక్షలు తెలిపారు.

# వాట్సాప్ వేదికగా ప్రత్యేక గ్రూపులు

- ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ జోరు

భైంసా, నవంబర్ 1 : ఎన్నికల ప్రచారం తీరు మారుతున్నది. సాంప్రదాయక ప్రచారానికి తోడుగా కొత్తగా టెక్నాలజీ ఆధారిత ప్రచారానికి పార్టీలు తెరలేపాయి. ఇప్పటికే సోషల్ మీడియా మాధ్యమాల్లో బీఆర్‌ఎస్ దూకుడుగా వ్యవ హరిస్తున్నది. తాజాగా పార్టీ ప్రచార కార్యక్ర మాల ను నేరుగా ఓటరుకు చేర్చేలా సరికొత్త ప్రణాళిక లతో దూసుకుపోతున్నది. అందరికీ అందుబా టులో ఉండే సోషల్ మీడియా యాప్ వాట్సాప్ ను వేదికగా చేసుకొని క్షేత్ర స్థాయిలో దూసు కెళ్తున్నారు. యూజర్ టూ ఓటర్ కాన్సెప్ట్‌తో బీఆర్‌ఎస్ ప్రణాళికను అమలు చేస్తుండగా ప్రత్యేక గ్రూపులతో నియోజకవర్గంతో పాటు పట్టణంలో జరిగిన అభివృద్ధిపై జనాలకు చేరవేస్తున్నారు. ఇందులో బూత్‌ల వారీగా, కాలనీల వారీగా ప్రత్యేక గ్రూపులు, చానళ్లు క్రియెట్ చేసుకొని స్థానికంగా ఉండే యూజర్లల్లో విషయ పరిజ్ఞా నాన్ని పెంచుతున్నారు. ప్రస్తుతం వినూత్నమైన రీతిలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. అంతేకా కుండా ఎలాంటి ఆర్భాటం లేకుండా నేరుగా ఓటర్లైన యూజర్‌కు పార్టీ కార్యక్రమాలను తీసుకెళ్లడంతో సమర్థవంతంగా పనిచేస్తుందని పార్టీ నేతలు చెబుతున్నారు. బీఆర్‌ఎస్ దూకు డుతో విపక్షాలు బేజారవుతున్నాయి.


పోలీసులు పట్టుకున్న మద్యం

# మద్యం పట్టివేత

లోకేశ్వరం, నవంబర్ 1 : మండలంలోని హద్‌గాం గ్రామంలో బుధవారం పోలీసులు అక్రమ మద్యాన్ని పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. పోలీసు గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న బర్కుంట భోజన్న అనే వ్యక్తి వద్ద రూ. 11, 500 ల విలువైన 10.8 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

మామడ, నవంబర్ 1 : సీఎం కేసీఆర్ సభ గురువారం నిర్మల్ కలెక్టరేట్ రోడ్ (క్రషర్ రోడ్డు) లో జరుగుతుందని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ పాకాల చంద్రశేఖర్‌గౌడ్ తెలిపారు. ఈ బహిరంగ సభకు మండలంలోని రైతాంగం, ప్రజలు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# విద్యాశాఖ క్షేత్ర పరిశోధకులకు శిక్షణ

తానూర్, నవంబర్ 1 : మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో బుధవారం విద్యాశాఖ క్షేత్ర పరిశోధకులకు విద్యాధికారి సుభాష్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు సాధించిన పురోగతి సమగ్ర సర్వే నిర్వహించేందుకు విధివిధానాలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయు లకు వివరించారు. ఈ నెల 3న మండలంలోని ఎంపిక చేసిన 22 పాఠశాలల్లో విద్యాశాఖ క్షేత్ర పరిశోధకులు 3వ, 6వ, 9వ తరగతుల విద్యా ర్థులకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. విద్యాశాఖ క్షేత్ర పరిశోధకులు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంఈవో సుభాష్

# కుమ్రంభీం వర్ధంతి

ఖానాపూర్ రూరల్, నవంబర్ 1 : ఖానాపూర్‌లోని కుమ్రంభీం చౌరస్తాలో బుధవారం ఆదివాసీలు కుమ్రంభీం 83వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివాసీలు సంప్రదాయబద్ధంగా పూజలు చేసి కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. తుడుం దెబ్బ అధ్యక్షుడు పెందూర్ మాదవ్, మడావి అంకుశ్ రావు పటేల్, మాడావి లింగు, ఉడుత ఆనంద్ రావు, సిడాం గంగాధర్, ఆత్రం భీంరావు, బాలాజీ, దుర్వ అర్జున్, హసన్ రావు, తులసీరాం, పరశురాం, నంది రామయ్య, ఆత్రం రాజేందర్, జైతు పటేళ్లు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఆదివాసీలు